విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 30 మార్చి 2025 8 పేజీలు

ప్రోటోకాల్ రగడ

- ప్రభుత్వ కార్యక్రమాలపై కౌన్సిల్‌కు కబురేదంటూ కౌన్సిలర్ల ఆగ్రహం
- రుణాల ప్రక్రియపై ప్రజలను మభ్య పెడతారా అంటూ ధ్వజం
- పీ4 సర్వేను మంటగలిపేస్తున్నారంటూ మండిపాటు
- వేసవిలో మంచినీటిఇబ్బందులు లేకుండా చూడండి
- వాడివేడిగా పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - పెద్దాపురం : కౌన్సిల్ సభ్యులంటే మున్సిపల్ అధికారులకు లెక్కలేకుండా పోతుందా..? కనీస మర్యాద ప్రోటోకాల్ పాటించకుండా అధికారుల తీరు అధ్వాన్నంగా ఉందంటూ పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ ధ్వజమెత్తింది. కనీసం సబ్సిడీ రుణాల మంజూరుపైనైనా సమాచారం ఇవ్వక పోగా ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా కౌన్సిల్ సభ్యులను ఆహ్వానించక పోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు వి. రాజశేఖర్, రాజా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 విధానంపై జరిపే అవగాహనా సదస్సులకు కౌన్సిల్ సభ్యులకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఆన్లైన్ ద్వారా మంజూరు చేసే ఎస్టీ, ఎస్సీ కాపు రుణాలు మంజూరు కనీస సమాచారం ఇవ్వడానికి అధికారులే కౌన్సిల్ సభ్యులను పక్కన పెట్టి ఆగౌరవపర్చడం సరైన పద్ధతి కాదన్నారు. కౌన్సిలర్ రాజశేఖర్ మాట్లాడుతూ అధికారులు తమ పద్ధతి, పని తీరు మార్చుకోవాలన్నారు. ప్రస్తుత వేసవి సీజన్ నేపథ్యంలో పట్టణంలో చలివేంద్రాలు. ఏర్పాటు చెయ్యాలని కోరారు. దీంతో కమిషనర్ పద్మావతి వివరణ ఇస్తూ పట్టణంలో నాలుగు ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని ఆదేశాలున్నాయన్నారు. మున్సిపల్ ▶మిగతా 2లో..

ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలకు తోడ్పాటునివ్వాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఆయా మండలాల్లో పంటలు,కూరగాయలు, పండ్లతోటల, పాడి ఉత్పత్తుల ఆధారంగా ఆహారశుద్ధి పరిశ్రమలు, (ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల) నెలకొల్పేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పరిశ్రమల శాఖ వ్యవసాయ,ఉద్యాన,పశుసంవర్ధక,మత్స్యశాఖలు సమన్వయం చేసుకుని తగిన నివేదికను రూపొందించాలన్నారు. ఆయా రంగాల్లో ఉత్పత్తులు సమీకరించి మార్కెట్‌లో సులువుగా విక్రయించే విధంగా ఆధారిత ఉత్పత్తులను గుర్తించాలని సూచించారు. వాటి ఆధారంగా జిల్లాలోని ప్రతి మండలంలో నాలుగు యూనిట్లు వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. రానున్న మూడు నెలల్లో కనీసం 20 యూనిట్లు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక మార్కెట్ తోపాటు ఇతర ప్రాంతాల్లో మార్కెటింగ్ అంచనా వేయాలన్నారు. ఆయిల్ ఫామ్, కొబ్బరి,కోకో, మామిడి పంటల ప్రోసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలన్నారు. ప్రోసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వల్ల రైతులకు, ఉత్పత్తిదారులకు ప్రయోజనకరంగా ఉంటుంద న్నారు. జిల్లాలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల ఏర్పాటు గురించి ఆయా శాఖలను సంబంధిత సాంకేతిక సిబ్బంది సమన్వయం చేసుకునేందుకు ఎపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ రిసోర్స్ పర్సన్ పి. హిమవాణిని సమన్వయ కర్తగా జిల్లాకలెక్టర్ వెట్రిసెల్వి నియమించారు. సమావేశంలో ఎపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ ఫుడ్ టెక్నాలజీ మేనేజరు చింతాడ సాయిశ్రీనివాస్, గోదావరి జిల్లాల జోనల్ మేనేజరు కె.జె. మారుతి,డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా,జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్, పశుసంవర్ధక శాఖ జెడి గోవిందరాజులు, జిల్లా పరిశ్రమల కేంద్రం ఇన్చార్జి జి యం వెంకట్రావు,రిసోర్స్ పర్సన్ పి. హిమవాణి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి
మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-చింతలపూడి: భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. చింతలపూడి కారు మూడి సత్యనారాయణరెడ్డి భవన్‌లో అఖిలభారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలు మే 15, 16, 17, 18 తేదీలలో తిరుపతి పట్నంలో జరుగుతున్న సందర్భంగా జాతీయ మహాసభల లోగోను శనివారం మన్నవ కృష్ణచైతన్య ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర యువజన విధానం అమలు కాకపోవడంతో రోజురోజుకు దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతుందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాలికి వదిలేసారన్నారు.దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతుందన్నారు. మత రాజకీయాలకు ▶మిగతా 2లో..

వసతి గృహాల్లో సీసీ కెమెరాలు

- రానున్న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తి కావాలి
- కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విషయంలో హేతుబద్ధీకరణ కలిగి ఉండాలని, మౌలిక వసతులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నాటికి సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను హేతుబద్ధీకరణ విధానంలో అభివృద్ధి చేయాలని కోరారు. సామాజిక బాధ్యత వహించే విధానంలో భద్రత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి ఆయా పనులు పూర్తి చేయాలని తెలియ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు లబ్దిదారులకు అందించే క్రమంలో బిసి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ స్థానికంగా అందుబాటులో లేకపోవడంవల్ల ఆయా కార్యక్రమాలు అమలు చేయడం పై తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ అధికారి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని, అందుకోసం నెలవారి ప్రగతి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. బిసి ఎస్సీ ఎస్టీల విద్యార్థులు , నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ కోచింగ్‌పై కళాశాల స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. నియోజక వర్గాల పరిధిలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, ఇందు కోసం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో తగిన భూములను గుర్తించా లన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి హాస్టల్స్ , వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య హేతుబద్ధత కలిగి ఉండేలా తక్కువ విద్యార్థులు ఉన్న వసతి గృహాలతో అనుసంధానం చేపట్టే కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. సామాజిక బాధ్యత కింద కంపెనీలు, వ్యక్తుల నుంచి సేకరించే నిధులతో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ఎస్ శోభారాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి. శశాంక పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ల ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర -ఏలూరు/ కాకినాడ : జిల్లా ప్రజలకు ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి తొలి పండగ ఉగాది అని, జిల్లా ప్రజలు ఆనందంతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

కాకినాడ జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు సంవత్సరాది వేడుకలను ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9-00 గంటలకు కాకినాడ సూర్యకళా మందిరం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నామని కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలు సాంప్రదాయ రీతిలో శుభ మంగళ నాదస్వరంతో ప్రారంభమై, వేదపఠనం, మహదాశీర్వచనం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలతో జరుగుతాయన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరుకానున్నారని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో వైన్ షాపు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామానికి చెందిన కందెల్లి అశోక్(31) తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే మార్టేరు గ్రామానికి చెందిన అశోక్ పని నిమిత్తం బైక్ పై భీమవరం వెళుతుండగా వేంద్ర వైన్ షాపు దగ్గరలో ఎదురుగా వస్తున్న వేరొక మోటార్ సైకిలిస్ట్ బలంగా ఢీకొనడంతో అశోక్ తలకు, కాళ్లకు తీవ్ర గాయం అవ్వడంతో స్థానికులు స్పందించి గాయపడిన క్షతగాత్రున్ని ఆటోలో భీమవరంలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.

వేంద్రలో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో పాత పంచాయతీ వద్ద శనివారం 104 ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత మొదలగు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు సరఫరా చేశారు. ఈ క్యాంపును సుమారు 40 మంది రోగులు వినియోగించు కున్నారు. డాక్టర్ నవనీత్, ఎంఎల్. హెచ్. పి. కరుణలత, ఏఎన్ఎం ప్రసన్న సుజాత, 104 వాహన డీఈవో వెంకట్, ఆశ కార్యకర్తలు లక్ష్మి, చంద్రకళ, భవాని, లలిత కుమారి పాల్గొన్నారు.

చంద్రన్న స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర- ఉండి : చంద్రన్న స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు (షూరిటీ అండ్ వెరిఫికేషన్) వచ్చే నెల రెండో తేదీ నుండి మూడవ తేదీ వరకు నిర్వహించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. రవీంద్ర తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండల పరిధిలోని 20 గ్రామాల నుండి 1250 చంద్రన్న స్వయం ఉపాధి దరఖాస్తులు వెరిఫికేషన్కు వచ్చినట్లు పేర్కొన్నారు. వాటిని బ్యాంకు అధికారులు పరిషత్ అధికారులు సమక్షంలో వెరిఫికేషన్ చేసి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

సాంఘిక శాస్త్రం పరీక్ష ఏప్రిల్ 1కి వాయిదా

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఈనెల 31న జరగాల్సిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటికి వాయిదా వేసినట్లు ఎంఈఓ కే నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రతి పదో తరగతి విద్యార్థిని , విద్యార్థులు వారి తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు.

నాణ్యమైన గోనె సంచులు ఉపయోగించాలి

విశాలాంధ్ర-పెదపాడు: నాణ్యత కలిగిన గోనెసంచులను ఉపయోగించాలని తహసీల్దార్ కృష్ణ జ్యోతి పేర్కొన్నారు. శనివారం పెదపాడు మండల తహసీల్దార్ కొక్కిరపాడు గ్రామంలో దుర్గా రైస్ మిల్లు, గోపాల కృష్ణ రైస్ మిల్లును తనిఖీ చేశారు. గోనెసంచుల నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ గోనె సంచులకు ఎటువంటి డామేజీలు ఉండకూడదని, నాణ్యమైన సంచులను రైతులకు అందుబాటులో ఉంచాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. తహసీల్దారు వెంట గ్రామ రెవిన్యూ అధికారులు బి. కోటేశ్వరరావు, అల్లు ప్రసాద్, కృష్ణ పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -ఏలూరు : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మాజీ ముఖ్య మంత్రి, దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపిస్తున్నట్లు మహనీయులు ఎన్టీఆర్ ప్రకటించారని తెలిపారు. ఆయన ఆశయసాధనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ముమ్మిడి చింతయ్య, పుప్పాల హరీష్, పూజారి నిరంజన్, కిలారపు జగదీష్, కాట్రు బాలకృష్ణ (బాలు), ఆలూరి రమేష్, శాఖమూడి మహేష్, జడ్పీ విశ్రాంత సీఈవో కుమారస్వామి, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టండి

జడ్పీ చైర్మన్ పద్మశ్రీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాల పరిస్థితిని సమీక్షించేందుకు శనివారం ఏలూరులోని జెడ్పీ కార్యాలయంలో చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను గుర్తించి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్ పునరావాస కాలనీలు (ఆర్ అండ్ ఆర్ కాలనీ), జిల్లాలోని వర్షాభావ ప్రాంతాలు వేసవి కాలంలో తీవ్ర నీటి కొరతకు గురవుతున్న ప్రాంతాలుగా గుర్తించబడ్డాయని వివరించారు. ఈ ప్రాంతాల్లో నీటి సమస్య అధిగమించేందుకు తక్షణం కొత్త బోర్లు తవ్వించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని పద్మశ్రీ ఆదేశించారు. చెట్టున్నపాడు, అగడాలలంక, మల్లవరం గ్రామాల్లో తాగునీటి సమస్యను పుష్కరానికి చేపట్టిన చర్యల గురించి సమీక్షించి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. గత వారం రోజులు క్రితం ఈ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తగా తాత్కాలిక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పునరావాస కాలనీలకు తక్షణమే బోర్లు మంజూరు చేయాలని జడ్పీ సీఈవో భీమేశ్వర్ ను చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశించారు. జిల్లాలోని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులు స్పందించేలా చర్యలు తీసుకోవాలని చైర్పర్సన్ అధికారులను ఆదేశించారు.

అవకాశాలు కల్పించాలి (1వ పేజీ తరువాయి)

ప్రాధాన్యతనిస్తున్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలం చెందిందన్నారు. మే నెల 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు తొర్లపాటి బాబు, నాగం అచ్యుత్, ఏఐవైఎఫ్ నాయకులు బొల్లవరపు విజయ శేఖర్, పిట్ట చందు, పీక శివనాగు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, కోశాధికారి ఎం. క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రగడ (1వ పేజీ తరువాయి)

సెంటర్లో చలివేంద్రం నిర్వహణకు మున్సిపాల్టీ భరిస్తుందని, మిగిలిన మూడు కేంద్రాల నిర్వహణకు దాతలు ముందుకు రావాలన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ కనీసం మంచినీళ్లు, మజ్జిగ ఇవ్వడానికి దాతలు కోసం ఎదురుచూస్తూ పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చలేమా..సత్వరమే ఆ మూడు ప్రధాన కూడళ్ల వద్ద మున్సిపాల్టి నుంచే చలివేంద్రం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ పైపులైన్లు మరమ్మతు పేరుతో పాతవి ఎంత వరకు పని చేస్తాయని, నూతన పైపులు ఏర్పాటు చేస్తే పూర్తి స్థాయిలో లీకులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చైర్మన్ బొద్దు తులసీ మంగతాయారు మాట్లాడుతూ పట్టణంలో నిర్వహించే పీ4 సర్వే సక్రమంగా నిర్వ హించడం లేదన్నారు. తూతూ మంత్రంగా నిర్వహించి ప్రభుత్వానికి నివేదించడం సరైన పద్ధతి కాదన్నారు. అనంతరం పలు సమస్యలపై వాడివేడిగా చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి. డిఈ ప్రకాశరావు, మేనేజర్ జ్యోతి రాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ అదినారాయణ, కౌన్సిలర్లు ముప్పన శ్యామలాంబ, ఆకుల కృష్ణ బాపూజీ. సత్య భాస్కర్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ వే, ఆయా విభాగాల అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జెడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాలసూర్యనారాయణ రాజు (సూరిబాబు) ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దారబోయిన లక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాల న్నారు. మండలంలో పాడైన చేతిపంపులు గుర్తించి మరమ్మతులు చేయించాలి అన్నారు. ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని పేర్కొన్నారు. గండిగూడెం, బొర్రంపాలెం, టి నరసాపురం పాఠశాలల్లో ప్రమాదకరంగా ఉన్న ఇంకుడు గుంతలు వెంటనే పూడ్చించాలని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 3నుండి 20 సెంట్ల స్థలం ఉంటే ఉచితంగా ప్రభుత్వం సోలార్ విద్యుత్ అందిస్తుందన్నారు. హౌసింగ్ పథకం ద్వారా ఇళ్ళు నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ లక్షా 80 వేల రూపాయలతో పాటు అదనంగా ఎస్సీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ. 70వేలు, కొండల్లో ఉండే గిరిజనులకు లక్ష రూపాయలు మంజూరు చేస్తుందని లబ్దిదారులు వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి మణి కుమారి, తహశీల్దార్ టి.సాయిబాబా ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లేగ దూడపై కుక్కల దాడి

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు గ్రామంలో కాలువ గట్టు వద్ద ఉన్న పాకలో గేద దూడపై కుక్కలు దాడి చేసి విచక్షణ రహితంగా చెవి, తోక తినేశాయి. ఈ విషయాన్ని పాడి యజమాని భావన గంగరాజు శనివారం తెలిపారు. గేద దూడపై కుక్కలు దాడి చేయడంతో గ్రామంలో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా గేదెలపై కుక్కలు దాడి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. కుక్కల బెడదను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్య తీసుకోండి

విశాలాంధ్ర-ఉంగుటూరు : మండలంలోని ఏ గోకవరం గ్రామ కార్యదర్శి కుసుమను కొందరు వ్యక్తులు విధి నిర్వహణలో ఆటంకం కల్గిస్తున్నారని, వారిపై చర్య తీసుకోవాలని మండల కార్యదర్శుల సంఘం ఎంపీడీవో మనోజ్కు శనివారం వినతిపత్రం చేశారు. కార్యదర్శికి మద్దతుగా మండలంలో పలువురు కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాస్, రవి కుమార్, నీలం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.12(1744533)/2019/డి.బి. **తేది: 27-03-2025**

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో **షార్టు టెండరు నోటీసు నెం.28(1-6)/BHI/General/2024-25/E2** లోని జనరల్ నిధుల నుండి 6 పనులకుగాను **రూ.24.12 లక్షలతో** ఈ- ప్రొక్యూర్మెంటు ద్వారా **టెండర్లు జి.వో.ఎమ్.ఎస్ నెం: 94** లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇప్రొక్యూర్మెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో. జిల్లా (సెల్: 9849906540, 9849906543) వారిని సంప్రదించగలరు.

కమీషనరు,
భీమవరం పురపాలక సంఘం

ఈవిఎం గోడౌన్ కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఏలూరు కలెక్టరేట్ లో ఉన్న ఈవిఎం గోడౌన్ ను శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు బి.యు లు,సియు లు,వివిప్యాట్ లను,అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఎ.రతన్ కాంత్(బిఎస్పి)నెరుసు నెలరాజు(బిజెపి), పి బి.శర్మ,(ఐ ఎన్ సి)వి .స్టాన్లీ బాబు(వై ఎస్ ఆర్ సిపి) కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది రాధా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాల మేళవింపు ఉగాది

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సాంస్కృతిక సాంప్రదాయాలన్నీ ఉగాది పచ్చడి తోనే సుఖ సంతోషాలను నింపుతాయని, ప్రకాశం విద్యాసంస్థల కరస్పాండెంట్ వి . జనార్దన్‌రావు పేర్కొన్నారు.

స్థానిక ప్రకాశం డిగ్రీ కళాశాల ఆవరణలో విశ్వ వాసు నామ ఉగాది సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన జనార్దన్‌రావు మాట్లాడుతూ తెలుగువారి జీవనంలో, నూతన జీవితాన్ని మొదలుపెట్టడానికి మొట్టమొదటి పండుగ ఉగాది పండుగ అని, మన సాంస్కృతిక సాంప్రదాయాలన్నీ ఉగాది సంవత్సరంలోనే మిళితమై ఉన్నాయని , షడ్రుచుల ఉగాది పచ్చడి మానవుల జీవితంలో సుఖ సంతోషాలకు ప్రతీక అని తెలియ జేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లులు, మహిళలకు గోరింటాకులు, జడల పోటీలలో విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమారి, మధులత, భవాని, శ్యామల, అధ్యాపకులు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ రైట్స్ ప్రొడక్షన్ ఫామ్ అధ్యక్షులు బొగ్గవరపు బాబురావు పేర్కొన్నారు.

మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో బాబురావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ రైట్ ప్రొడక్షన్ ఫామ్ సభ్యులంతా కలిసి నిరసన చేపట్టి, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన దోషులను కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో క్రైస్తవులపై అనేక దాడులు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం కలుగచేసుకొని క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. టిఎన్ స్నేహన్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలని ఆయనను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, సిట్ వేసి సమగ్ర దర్యాప్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పాలన్న, బెంజిమెన్, ఎలీషా, రాజేశ్వరరావు, ఏలేటి చిన్నా తుక్కయ్య, జయారత్నం, దావీదు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళాకారులు టీవీఎస్ రాజుకు సన్మానం

విశాలాంధ్ర-కామవరపుకోట: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్, బుర్రకథ కళాకారుడు టీవీఎస్ రాజును కాసర నర్సిరెడ్డి కల్చరల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చిలుకూరి ఝాన్సీలక్ష్మి రెడ్డి కళాపరిషత్ సప్త దశ వార్షికం, ఉగాది వేడుకల సందర్భంగా సత్కరించారు. కామవరపుకోటలో జన్మించిన టీవీఎస్ రాజు చిన్ననాటి నుంచి కళల పట్ల ఆసక్తితో ఉండేవారు. కాసర నర్సిరెడ్డి ద్వారా రంగస్థలం లోకి అడుగుపెట్టి 50 సంవత్సరాల జీవితంలో బుర్రకథ కళాకారునిగా, వామపక్ష ప్రజా నాయకునిగా విలువైన ప్రజా సేవలు అందిస్తున్న ఆయనకు ఉగాది సందర్భంగా ఏపీ సాంస్కృతిక పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ దుశ్శాలువతో, పూల మాలలు వేసి సన్మానించి సన్మాన పత్రం అందించారు.

అనంతరం టీవీఎస్ రాజు మాట్లాడుతూ కాసర నర్సిరెడ్డి ఆశీస్సులతో 1972లో తొలిసారి రంగస్థలంపై అడుగు పెట్టానన్నారు, నర్సిరెడ్డి తన చేత అనేక నాటికలు వేయించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ కవి టీవీ రామకృష్ణ, రంగస్థలం నటులు మౌల జానపద కళాకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లార్తి కృష్ణ బాబు,తిరుపతి రమేష్ బాబు, జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పలువురు కవులు, కళాకారులు పాల్గొని టీవీఎస్ రాజుకు కళాభివందనాలు తెలియజేశారు.

సెప్టిక్ ట్యాంకర్లపై విధి విధానాలు అమలు చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: జనాభా పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో ప్రతి ఇంటికి సెప్టిక్ లెట్రిన్ లు ఉంటున్నాయని అవి నిండిపోయినప్పుడు సెప్టిక్ లెట్రిన్ ట్యాంకర్లు వాటి వ్యర్థాలను తోడుకొని తీసుకెళు తున్నాయని, ఆ మలమూత్రములను ఎక్కడ పారవేస్తున్నారు, కంపోస్టు చేస్తున్నారా అన్నది తెలియని పరిస్థితి నెలకొందని డిసిసిబి మాజీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం దీనికి సంబంధించి ఆయన కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ కోర్టుకు ఆయన వెళ్ళారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో ఒకవైపు చేపల చెరువులు రొయ్యలు చెరువులు వలన జలాలు కలుషితం అయిపోతు న్నాయని దీనితో పాటు సెప్టిక్ లెట్రిన్ ట్యాంకర్ల వలన కూడా ప్రాంతాలు, కాలువలు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. తన గ్రామం కుప్పనపూడి (ఆకివీడు మండలం) లో రెండు సెప్టిక్ లెట్రిన్ ట్యాంకర్లు ఉన్నాయని, వారు తీసుకొచ్చిన మలమూత్రములను వారి పొలంలో, స్థలంలో వేసుకుంటున్నారని, దానికి సమీపంలోని నివాసములు కొన్ని మీటర్ల దూరంలో కాలువలు ఉన్నాయని అవి కలుషితమయ్యే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య విష యంలో రాజీ పడకుండా తడిచెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపదను పెంచుకుని గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని గణపవరం ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి అన్నారు. శనివారం రెండో రోజు సరిపల్లె గ్రామపంచాయతీ వద్ద లోకల్ ట్రైనింగ్ సెంటర్లో ఉండి మండలంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉండి ఎంపీడీవో ఎస్.

రవీంద్ర, పంచాయతీ విస్తరణ అధికారులు గణపవరం పివి సత్యనారాయణ, ఉండి సిఎస్‌వి రెడ్డి, సరిపల్లి గ్రామ సర్పంచ్ చనుమూరు లక్ష్మీ భవాని, ఉప సర్పంచ్ క్రొవ్విడి కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.

మధురాజుకు అభినందనసభ

విశాలాంధ్ర - గణపవరం: 38 సంవత్సరాలు అధ్యాపక జీవితంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసి రిటైర్డ్ అవుతున్న వైస్ ప్రిన్సిపాల్ పిన్నమరాజు మధురాజు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో కీలక పాత్ర పోషించారని కళాశాల అభివృద్ధికి చేసిన అమూల్యమైన సేవలను వెలకట్టలేమని గణప వరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో గత 15 సంవత్సరాలుగా కళాశాలకు విశిష్ట సేవలు

అందించి ఈ నెల మార్చి 31 న ఉద్యోగ విరమణ చేయబోతున్న వైస్ ప్రిన్సిపాల్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు పిన్నమరాజు మధురాజు ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో హిందీ మాస్టర్ కె. సూర్యనారా యణమూర్తి, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

21 మంది పాత నేరస్తుల బైండోవర్

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో పాత నేరస్తులను నూజివీడు తహసిల్దార్ ఎదుట హాజరు

పరచి వారిని బైండ్ ఓవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ బైండ్ ఓవర్ ఒక సంవత్సరం కాల పరిమితి ఉంటుందని ఈ సంవత్సరం కాల పరిమితిలో మరలా ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన వారి వద్ద నుండి లక్ష రూపాయలు జరిమానా, ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు. నూజివీడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు,ముసునూరు,చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన, నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య హెచ్చరించారు.

నెరవేరుతున్న గ్రామీణ రోడ్ల కల

ఆగిరిపల్లి మండలంలో రూ.50 లక్షల వ్యయంతో సిసి రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రోడ్ల కల నెరవేరుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. శనివారం ఆగిరిపల్లి మండ లంలో రూ.50 లక్షల వ్యయంతో

నిర్మించనున్న సిసి రోడ్లకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉండేదన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ఏలూరు జిల్లాలో రూ. 97.90 కోట్లతో 682 కి.మీ మేర రహదారులకు గుంతలు పూడ్చే కార్యక్రమన్ని చేపట్టి పలు రోడ్లు అభివృద్ధి పరిచామని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.

ఉగాది వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఏలూరు: శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఉగాది వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి ఏలూరు గిరిజన భవన్‌లో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాదస్వరం, పంచాంగ శ్రవణం, వేదాశీర్వచనం, వేదపండి తుల సత్కారం,ఉగాది పచ్చడి, ప్రసాదాల ఏర్పాట్లను దేవాదాయశాఖ నిర్వహించాలన్నారు. తెలుగువారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా మామిడి తోరణాలు, అరటిచెట్లతో, పుష్పమాలలతో వేదిక అలం కరణ, బాధ్యతను ఉద్యాన శాఖ, కవిసమ్మేళనం జిల్లా విద్యాశాఖ చేపట్టాలన్నారు. వేడుకలు నిర్వహించే గిరిజన భవన్ వద్ద శానిటేషన్ కార్యక్రమాలను నగరపాలక సంస్థ పర్యవేక్షించాలన్నారు.

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం పి.పి రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ లను భద్రపరిచిన గోడౌన్‌ను కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఎం.రతన్ రాజు, టీడీపీ ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, సీపీఎం ప్రతినిధులు జెఎన్‌వి గోపాలం, బి.వాసుదేవరావు, జనసేన పార్టీ ప్రతినిధి బి.జయ శివ, తదితరులు ఉన్నారు.

ఉగాది కానుకగా పల్లెకు పండుగ

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : పోలవరం నియోజకవర్గం లోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 24 కోట్ల రూపాయల వ్యయంతో 48 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం చేసినట్లు పోలవరం ఎమ్మెల్యే బాలరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3.6 కోట్లతో జీలుగుమిల్లి మండలంలోని ఎనిమిది కిలోమీటర్లు బీటీ రోడ్డు తో అనుసంధానం చేసినట్లు తెలిపారు. 70 లక్షల రూపాయలతో నాలుగు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 4300 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. మండలాల అనుసంధానంతో 557 కోట్ల రూపాయలతో 1202 కిలోమీటర్లు రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్వాసితులకు 828 కోట్లు పరిహారం అందజేసి వారి జీవితాలలో వెలుగులు నింపిందని అన్నారు.

సీపీఐ ప్రచార జాతా విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రచార జాతా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని సీపీఐ కార్యకర్తలు, ప్రజలు,ప్రజా సంఘాలు విజయవంతం చేయాలని సీపీఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ప్రచార జాతాను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 30న నియోజవర్గం లోనికి ప్రవేశించి కొయ్యలగూడెం, పోలవరంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, 31న బుట్టాయగూడెం, జీలుగుమిల్లిలో నిర్వహిస్తామని అనంతరం ఏప్రిల్ 1,2 తేదీలలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఈ ప్రచార జాత సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

బహిరంగ ప్రకటన - ఆంధ్రప్రదేశ్ రీజియన్ లో 3 బ్రాంచీలు మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

మేము 30-06-2025 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మూసివేస్తున్నామని తెలియజేయుచున్నాము

మూసివేయు బ్రాంచి	మెర్జికాబోయే బ్రాంచి
కావలి బ్రాంచి: 1వ అంతస్థు, డోర్ నెం.10-15-35 & 35ఎ, షాపు నెం.318ఎ, 318బి, 314ఎ, 314బి, జిడి కాంప్లెక్స్, ఎబియం కాంపౌండ్, కావలి-524201	డోర్ నెం.16-11-886, మొదటి అంతస్థు, పదరారుపల్లి, అయ్యప్ప గుడి సెంటర్ దగ్గర, ఫ్లైవర్ బ్రిడ్జి, మాస్టర్ కాలని, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, నెల్లూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్-524004
టెక్కలి బ్రాంచి: గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.1-11, ఆర్టీసి డిపో బిల్డింగ్ ఎదురు, పాత యన్‌హెచ్5 రోడ్, టెక్కలి-532 201	సర్వే నెం.307/2, విశాఖ 'ఎ' కాలని, యస్‌బిఐ ఎదురు, రామలక్ష్మణ బ్రాంచి, పెద్దపాడు రోడ్, శ్రీకాకుళం, శ్రీకాకుళం (జిల్లా), ఆంధ్రప్రదేశ్-532001
దెందులూరు బ్రాంచి: 1వ అంతస్థు, కెబికె కాంప్లెక్స్, మెయిన్ రోడ్, పాత గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, దెందులూరు-534 432	డోర్ నెం.23బి-5-93/1, సవిత్రు కాంప్లెక్స్, డా॥ ప్రభావతి హాస్పిటల్ రోడ్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్-534002

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన 3 బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయటమైనది ఖాతాదారులు అందరికి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇయంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జిచేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 31-03-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పాలనలో నూతన ఒరవడికి శ్రీకారం

టీడీపీ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు: ప్రభుత్వం అంటే అభివృద్ధి చేయడం మాత్రమే కాదని పేదల అవసరాలను తీర్చే బాధ్యత కూడా ప్రభుత్వానిదే అనే విధంగా పరిపాలనలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ఆనాడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం ప్రభుత్వం కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాబోయే 50 సంవత్సరాల వరకు పార్టీకి నాయకత్వ లేమి లేదని ఎన్టీఆర్ అంతటి ప్రజాకర్షణ, చంద్రబాబు పరిపాలన దక్షత రెండు కలగలిసిన నేత లోకేష్ అన్నారు.

చింతలపూడి: తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు.

చింతలపూడి పట్టణంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం చింతలపూడి నియోజకవర్గ ఏఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా విశేష కృషి చేశారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం 8 మందికి రూ.8 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పొదిల రాయప్ప, తెలుగుదేశం పార్టీ చింతలపూడి మండల అధ్యక్షులు మాటూరు వెంకటరామయ్య పాల్గొన్నారు.

పాలకొల్లు : తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన కీ.శే. నందమూరి తారక రామారావు దేశానికే ఆదర్శనీయులని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం స్థానిక గాంధీ బొమ్మల సెంటరులో యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పార్టీ జెండాను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ప్రభుత్వం హాస్పిటల్ లో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు, పాలు మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ ఓ. రవికుమార్, వైద్యాధికారులు,నాయకులు గండేటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: మండలంలోని వడాలి గ్రామంలో కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , ఏపీ టూరిజం డెవలప్మెంట్

కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, పెదపాలపర్రులో పార్టీ మండల కన్వీనర్ చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి, అల్లూరులో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు, శ్రీహరిపురంలో సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, సింగరాయపాలెంలో మండల పార్టీ కార్యదర్శి బొంగు రవికుమార్, గురజ, వైవాక పలు గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి స్వీట్లు పంచారు. నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలిదిండి: టిడిపి మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి

పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : పేద, బడుగు, బలహీనవర్గాల వారి కోసం కీ.శే. నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారని, పోలవరం

నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొరగం శ్రీనివాసరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజవరంలో: రాజవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు సుదగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

అర్పించారు. ఈ సందర్భంగా వాడపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పేద ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్లమూడి రాజేశ్వరరావు, గర్సికుటి శ్రీనివాసరావు, గరికపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉండి : గ్రామ గ్రామాన వాడవాడలా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని 19 గ్రామాలలో పార్టీ జెండా టిడిపి శ్రేణులు ఎగరవేశారు. నందమూరి తారకరామారావు చిత్రపటానికి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు కరిమేరకు నాగరాజు కిన్నెర వెంకన్న మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అన్నారు.

భీమవరం: టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. టిడిపి కార్యాలయం, పలు వార్డులు, గ్రామాల్లో నాయకులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్

స్థాపించిన తెలుగుదేశంపార్టీ బడుగు బలహీన వర్గాల బావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PHANI KUMARI IRUSUMANDA, W/o BUJJI BABU,** resident of D.No.2-209, Sitharamapuram Village, Narasapuram Mandal, West Godavari District, A.P. State-534280. I declare that my Original Name is **PHANI KUMARI IRUSUMANDA** (As per S.S.C. Marks List), but my name was wrongly mentioned as **DEEVENA KUMARI TENNETI** in my Aadhaar Card NO.4035 6072 6975, instead of **PHANI KUMARI IRUSUMANDA.** So I request, the concerned authorities may be Re-correct my correct name as **PHANI KUMARI IRUSUMANDA** instead of **DEEVENA KUMARI TENNETI** in my Aadhaar Card. Hence after all my Documents and Correspondance will be continuing with my Name **PHANI KUMARI IRUSUMANDA** for all practical purposes. **Cell No:7569707603**

పేదల పక్షపాతి టీడీపీ

విశాలాంధ్ర - రాజోలు : తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన పనిచేస్తుందని మాజీ డిప్యూటీ స్పీకర్ అల్లూరి వెంకట సూర్యనారాయణ రాజు అన్నారు. సఖినేటిపల్లి మండలం వీవీ మెరక గ్రామంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులతో కలిసి సూర్యనారాయణ రాజు టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చెల్లుబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పుట్టినప్పుడు నుంచి ఉన్న సీనియర్ టీడీపీ నాయకులను, రాజోలు నియోజకవర్గానికి చెందిన 300 మంది టీడీపీ కార్యకర్తలను సాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భూపతి రాజు సాయిబాబా వర్మ, మంగిన భూదేవి, గెద్దం సింహా, కాండ్రేగుల సత్యనారాయణ మూర్తి, జగదం సత్యనారాయణ, మెరుముర్వల ప్రసాద్, కడలి ఏడుకొండలు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గంపేట : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ నేతలు నిర్వహించారు. మండల కేంద్రమైన జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదుపరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్స్ పంపిణీ చేశారు. తొలుత నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన భారీ కేక్ కట్ చేశారు. అలాగే మండలంలోని రామవరం, మర్రిపాక, ఇర్రిపాక, మామిడాడ, నరేంద్రపట్నం, గోవిందపురం, మల్లిశాల, కాట్రావులపల్లి, తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి

విశాలాంధ్ర - కరప : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ శ్రేణులు చుండ్రు వెంకన్న రావు చౌదరి ఆధ్వర్యంలో కరప మండలం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేస్తూ ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కాకర్ల బుజ్జిబాబు చౌదరి, బుంగ సింహాద్రి, గండి వెంకటేశ్వరరావు, పలివెల జానకి రామయ్య, కోటగిరి మహేంద్ర బాబు, చీపురుపల్లి జయేంద్ర బాబు, మద్దూరి స్వామి పాల్గొన్నారు.

గండేపల్లి మండలంలో...

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కిన నాగేశ్వరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ చౌదరి, అక్కిన సుదర్శన్ రావు, అక్కిన రాంబాబు, అక్కిన రామకృష్ణ, బోళ్ల చంద్రరావు, బోళ్ళ సతీష్, బోళ్ల దొరబాబు పాల్గొన్నారు.

ఆంధ్రుల ఆత్మగౌరవం నినాదంతో టీడీపీ ఆవిర్భాం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కపిలేశ్వరపురం మండలం టేకి అంగర గ్రామంలో టేకి గ్రామ నాయకులు అంగర గ్రామానికి చెందిన అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం అధికార పార్టీ అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్సల శ్రీనివాస్ మాట్లాడుతూ 1982 మార్చి 29వ, తేదీన స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆంధ్రులు ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన 9నెలలులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టి సంచలనం సృష్టించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే ఎన్టీఆర్ తన సిద్దాంతం అనుసరించి పేదలకు కూడు, గుడ్డ, గూడు కల్పించారని టీడీపీ అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్ మీడియాకు వివరించారు. టిడిపి నాయకులు దాసరి శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీనివాస్, అంగర, పడమర ఖండ్రిక టేకిగ్రామ టీడీపీ శ్రేణులు, కడలి పరశురామన్న, కోలా శ్రీనివాసు, పిల్ల గణేష్, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ, కోనసీమ రచయితల సంఘం, జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక అధ్యక్షులు, సీ.ఈ.వో డాక్టర్ కత్తి మండ ప్రతాప్ నిర్వహణలో ఏప్రిల్ 13 ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ కేంద్రమైన అమలాపురం శీకళా గ్రాండ్ రెసిడెన్సీ ఏసి హాల్లో జరగబోవు 147వ శ్రీ విశ్వావసునామ ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం కోనసీమ కవితోత్సవం కార్యక్రమం సంబంధించిన బ్రోచర్ అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్యానికి తెలుగు సాంస్కృతికి తెలుగు భాషా వ్యాప్తికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తి మండ ప్రతాప్ సేవలను అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రతి సంవత్సరం ఉగాది సభలను నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్షులు, కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, బీవీవీ సత్యనారాయణ, మాకే బాలార్జున, సత్యనారాయణలను జిల్లా కార్యవర్గాన్ని ప్రశంసించారు. శాసనసభ్యులు ఆనందరావును ముఖ్య అతిథిగా విచ్చేసి ఉగాది సభను జయప్రదం చేయప్రదం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాబ్జి పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీ నాయకులు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సామర్లకోట : గత 5 సవత్సరాల కాలంలో సామర్లకోట పట్టణంలో ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని తాము చేపట్టిన అభివృద్ధి పనులను వైసీపీ నాయకులు అడ్డుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో పట్టణంలో రోడ్లు, డ్రైన్‌లు నిర్మించడమే కాకుండా స్టేషన్ సెంటర్‌లో గడియార స్తంభం పనులు పూర్తి చేయడం జరిగిందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు పనులను వైసీపీ సభ్యులు అడ్డుకోవడాన్ని రాజప్ప తప్పుబట్టారు. మఠం సెంటర్‌లో మేజర్ డ్రైన్ పై స్లాబ్ రాళ్ళు ఏర్పాటు అంశంపై రాజప్ప మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని దాని కారణంగా డ్రైన్ పై స్లాబ్ రాళ్ళు వేయాల్సి ఉందని అన్నారు. కౌన్సిల్ అడ్డుకున్నా వేరే నిధులు లేక తమ నాయకుల సొంత సొమ్ముతో పనులు పూర్తి చేస్తామని అన్నారు. వైసీపీ సభ్యులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని రాజప్ప పేర్కొన్నారు.

తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని దశదిశల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర- కొవ్వూరు : తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని దశదిశల చాటి చెప్పిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొవ్వూరు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు . తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ విజయ విహార్ సెంటర్ నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటం కొరకు తెలుగుదేశం పార్టీని అన్న నందమూరి తారక రామారావు ప్రారంభించి 9 నెలల కాలంలోనే అధికారాన్ని పొంది రాష్ట్ర ప్రజల గుండెల్లో శిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజల్లోకి వచ్చిన అన్న నందమూరి తారక రామారావు అడుగుజాడలలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ , నాదెండ్ల శ్రీరామ్, మద్దిపాటి సత్యనారాయణ, వేమగిరి వెంకటరావు పాల్గొన్నారు.

సీనియర్ కార్యకర్తలకు సత్కారం

విశాలాంధ్ర - రావులపాలెం : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ కార్యకర్తలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వీరిలో ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన మజ్జి సూరిబాబు గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించారని, ముఖ్యంగా వైద్యానికి సంబంధించి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డపునేని త్రినాథ్ ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామ సర్పంచ్‌గా పని చేసి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకున్నారని పార్టీకి సేవలు అందిస్తున్నారని తెలిపారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మేటి రాఘవులు పార్టీ కార్యక్రమాలలో ముందుండేవారని చెప్పారు. అల్లూరి పెద కృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సోదరుడు సత్తిరాజుతో కలిసి పొడగట్లపల్లి గ్రామంలో పార్టీకి అంకితభావంతో పని చేశారు. నినియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన చురుగ్గా పాల్గొని ఇప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన వీరిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

'ఎన్టీఆర్'కు భారత రత్న ఇవ్వాలి : పిల్లి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : నటసార్వభౌమ, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారత రత్న ఇవ్వాలని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు కోరారు. కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని కాకినాడ రూరల్, కరప మండలాల్లోని అనేక గ్రామాల్లో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అచ్చంపేట జంక్షన్ సమీపంలోని పార్లమెంట్ సభ్యులు సానా సతీష్ క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీ సానా సతీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకా లక్ష్మణ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జీవిత ప్రస్థానంకి సంబంధించిన వీడియోను ఆవిష్కరించారు. అనంతరం

కేకు కటింగ్ నిర్వహించి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్టీఆర్‌కు భారత రత్న తెలుగుప్రజల ఆకాంక్ష అని దానిని గౌరవించి నెరవేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తోట నవీన్, బున్ని, బోళ్లకృష్ణ మోహన్, దాయన రాంప్రసాద్, నరుకుర్తి వెంకటేశ్వరరావు, కాళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కోసమే టీడీపీ ఆవిర్భావం

విశాలాంధ్ర-దేవరపల్లి: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మండల కేంద్రం దేవరపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎన్టీరామారావు శిలా విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె సుబ్రహ్మణ్యం, సీనియర్ తెలుగుదేశం నాయకుడు సుంకర దుర్గారావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యాగంటి సాయిబాబు, కరుటూరి శ్రీనివాస్, కాట్రు భీమరాజు, ఉప్పలపాటి శివ, నందిగాం బుల్లి రాజు, తంగిళ్ళ మునేశ్వరరావు, చింతపల్లి నాగమణి, పాముల భూదేవి, ఓరుగంటి లక్ష్మీపతి రాజు, ఓరిగంటి వాస, కరుటూరి బాలాజీ తలశిల లక్కీ దాపర్తి, తెలుగు మహిళలు పాల్గొన్నారు

పేదల అభ్యున్నతికి టీడీపీ ఆవిర్భావం

విశాలాంధ్ర-దేవరపల్లి: పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ పేర్కొన్నారు. దేవరపల్లిలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ రంగంలో ఉండి ప్రజాసేవ చేయాలను ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ముఖ్యంగా బీసీలు బడుగు బలహీన వర్గాలు సహకారంతో తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీ రామారావుదన్నారు.పార్టీ స్థాపించి 43సంవత్సరాలు పూర్తయిందని అప్పటినుండి తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత ఉత్సాహంతో ప్రతి గ్రామంలోనూ పార్టీని మరింత పటిష్టపరిచి కార్యకర్తలకు నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గన్నమని హరికృష్ణ, ఉప్పులూరి రామారావు, పెనుమత్స సుబ్బరాజు, ముళ్ళపూడి దొరజి, చౌదరి, కొండపల్లి దొరయ్య, కాట్రు భీమరాజు, దాపర్తి ఏడుకొండలు లక్క శ్రీను పాతూరి శ్రీధర్ ముళ్ళపూడి సత్యనారాయణ దాపర్తి వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన విద్యార్థులు దొరికారు : సీఐ

విశాలాంధ్ర - రావులపాలెం : తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు. ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24న ఇంటి నుంచి వెళ్లిపోగా శుక్రవారం తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎస్సై అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ విద్యా సాగర్ బృందం బాలలను గుర్తించి ఆలమూరు తీసుకుని వస్తున్నారు. విద్యార్థుల జాఢ కనుక్కోవడానికి కృషి చేసిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : విద్యార్థులు మంచి పౌరులుగా మెలిగి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం రాజనీతి శాస్త్ర ఆచార్యులు సుధాకర్‌బాబు ఆకాంక్షించారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు భారత రాజకీయ వ్యవస్థపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ బాలరాజు అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు రాజకీయ వ్యవస్థపై అతిథి ఉపన్యాసాన్ని ఇచ్చి, విద్యార్థుల బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూఏసి కో-ఆర్డినేటర్ పివివి సత్యా నారాయణ, అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి విశ్వేశ్వర్, ఆధ్యాపకులు డి సత్యలత, సిహెచ్ ఝాన్సీరాణి, వి దేవి ప్రసన్న, వి గోపాలకృష్ణ, పి శ్రీనివాసరావు, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో పలు అంశాలు వాయిదా

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. సభ్యులు వారా పాప మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసినా జగన్ కాలనీలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి ముసుగు తొలగించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. వైస్ చైర్మన్ ఉబా జాన్ మొజాస్ మాట్లాడుతూ కాలనీకి జగన్ కాలనీగా నామకరణం చేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ కారణంగా వాటిని తొలగించారని వాటిని వెంటనే పునరిద్దరించాలని అధికారులకు సూచించారు. అజెండాలో అంశాలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అనేక అంశాలను వాయిదా వేయాలని వైస్ చైర్మన్ ఉబా జాన్ మొజాస్, నేతల హరిబాబు, ఆవాల లక్ష్మీనారా యణ, తదితర మెజార్టీ కౌన్సిలర్లు పేర్కొన్నారు. టీడీపీ సభ్యులు బలుసు వాసు తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేస్తూ మఠం సెంటర్‌లో మేజర్ డ్రైన్‌లో సిల్ట్ తీసిన అనంతరం డ్రైన్‌పై స్లాబ్ రాళ్లు వెయ్యాల్సిన అవసరం ఉందని డ్రైన్ వదిలి వేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై వైస్ చైర్మన్ మోజెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ తాము పేర్కొన్న అంశాలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి సమావేశం నుంచి వైసీపీ సభ్యులు వెళ్లిపోయారు. అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం, చాగల్లు గ్రామం డోర్ నెం:1-224 **కంకటాల కృష్ణ తండ్రి సహదేవుడు గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా యొక్క ఆస్తికి సంబంధించి **ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్** అయిన **3890/2017** మరియు **3934/2015** ఉన్న ఇంటి నుండి అదే ఏరియాలో ఉన్న వేరే ఇంటికి మారుతుండగా **15-12-2024** తేదీన మార్గమధ్యమంలో పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి ఇవ్వగలరు.

కంకటాల కృష్ణ తండ్రి సహదేవుడు

సెల్ నెం. : 77806 89180

ఉపాధ్యాయరాలిపై దాడి

విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ ఉపాధ్యాయ రాలిపై దాడి కేసు నమోదు. మండలంలో గల సింగవరం గ్రామ పంచాయతీ నాగరత్నం కాలనీలో ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయరాలిగా పని చేస్తున్న కడలి నాగమణిపై శనివారం ఉదయం ఇద్దరు మహిళలు విచక్షణా రహితంగా దాడి చేయడంతో కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఎంపీపీ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయరాలుగా పనిచేస్తున్న నాగమణి తమ విధులకు ఆటంకం కలిగిస్తూ అదే గ్రామానికి చెందిన ఈలి నాగలక్ష్మి, ఈలి లావణ్య అనే ఇద్దరు మహిళలు పాఠశాల ఆవరణలో మామిడి పండ్లు కోచారని ప్రశ్నించడం వల్ల దాడి చేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రామ్ కుమార్ తెలిపారు.

ఎన్టీఆర్‌కు నివాళి

విశాలాంధ్ర - నిడదవోలు : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలో పలు వార్డులతో పాటు వాడవాడాల ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఆవిర్భావ వేడుక సందర్భంగా పంగిడి రోడ్లో కరెంట్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు, కార్యకర్తలు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శేషారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం: తెలుగు జాతి ఆత్మ గౌరవం తెలుగుదేశం పార్టీ అని టీడీపీ సీనియర్ నాయకుడు కాండ్రు శేఖర్ అన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చినకొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలో సాయి బాబా గుడి వద్ద కాండ్రు శేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ జెండా ఆవిష్కరణతో పాటు కేక్ కటింగ్, స్వీట్లు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాండ్రుశేఖర్ మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం టీడీపీ అన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ కూటమి పార్టీలతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చివేసి మునుపెన్నడూ లేని వధంగా అభివృద్ధి చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ప్రతి కార్యకర్త సగౌరవంగా చేతులెత్తి జై కొట్టే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోసూరి త్రిమూర్తులు రాజు, కోసూరి పెద్ద అబ్బులు రాజు, కాండ్రు బుల్లి, చంద్రాల వినోద్, చంద్రాల ఫణి, మొదలగు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-దేవరపల్లి: ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ఆర్ఎస్కే సిబ్బందిపై ఉందని జిల్లా సివిల్ సప్లై డిఎం టి రాధిక పేర్కొన్నారు. దేవరపల్లి కరుటూరు ఫంక్షన్ హాల్‌లో శనివారం ధాన్యం కొనుగోలు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలులో ఏ విధమైన తప్పులు జరగటానికి వీలులేదన్నారు. 2024-2025 సంవత్సరానికి రబీ ధాన్యం కొనుగోలులో వాట్సాప్ అడ్వాన్సు షెడ్యూలు చేయాలని ఆమె అన్నారు. వ ఏఎస్ఓ నాగాంజనేయులు మాట్లాడుతూ గన్ని బ్యాగ్స్ ఆన్లైన్లో ఎన్ని వచ్చాయో తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ జగన్నాథరెడ్డి ఏడిఏ ఎస్ జయరామ రెడ్డి, దేవరపల్లి ఇన్చార్జి తహసీల్దార్ శ్రీనివాస్, గోపాలపురం నల్లజర్ల తహసీల్దార్లు సిబ్బంది పాల్గొన్నారు

పెండింగ్ బిల్లులు చెల్లించండి

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ASHA), కాకినాడ జిల్లా శాఖ ప్రతినిధుల బృందం శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఐఏఎస్‌ని, డీఎంహెచ్ఓ డా జె నరసింహ నాయక్‌ని, ఎన్టీఆర్ విద్యా సేవ జిల్లా కోఆర్డినేటర్ డా పి రాధాకృష్ణని కార్యాలయాలలో కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ వినతిలో రాష్ట్రవ్యాప్తంగా నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను, ఎన్టీఆర్ విద్యా సేవ పథకం క్రింద పెండింగ్ బిల్లులు రూ.3,000 కోట్లకు పైగా ఉండడాన్ని, నెలవారీ ఖర్చులు మినహాయించలేని స్థితిని వివరించారు. ప్యాకేజీ రేట్లు పునర్విచారణ చేయకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రతరమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కనీసం రూ.1,500 కోట్ల నిధులను తక్షణం విడుదల చేయాలని, మిగిలిన బిల్లులకు స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకపోతే, ఏప్రిల్ 7 నుంచి ఎన్టీఆర్ విద్యా సేవ ద్వారా సేవలందించడం నిలిపివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి ASHA కాకినాడ తరఫున డా ఎస్ రామకృష్ణ, డా వాడ్రేవు రవి, డా ఆనంద్, డా రామ్ మోహన్,డా ఉమా పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - అనపర్తి : మండలంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి అనపర్తి,ఎన్టీఆర్ మూలా రెడ్డి నగర్, రామవరం, పొలమూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదాన రెడ్డి,జుత్తుక సూర్యకుమారి, ఇంకా పలువురు నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మహబూబ్

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం నిడదవోలు బార్ అసోసియేషన్ 2025 - 26 సంవత్సరానికి జరిగిన ఎన్నికలలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మొహమ్మద్ మహబూబ్, జనరల్ సెక్రెటరీగా దేగపాటి మహేష్, వైస్ ప్రెసిడెంట్ ఉజ్జిన సత్య ప్రసన్న, జాయింట్ సెక్రటరీగా ఆకుతోట సతీష్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రెటరీగా ఎలిపిన గంగాధర్ ట్రెజరర్‌గా పిపిసిహెచ్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు అధికారులుగా కొండేపాటి వెంకట శ్రీనివాస్, కార్యం చిట్టిబాబు వ్యవహరించి నట్లు అసోసియేషన్ తెలియజేశారు.

పరికరాల కొనుగోలుకు రూ.6 లక్షల విరాళం

విశాలాంధ్ర - కాకినాడ : ట్రస్ట్ హాస్పిటల్స్ (సర్వోత్తమ్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్) తరఫున సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై కల్యాణ్ చక్రవర్తి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) నిధులలో భాగంగా రూ.6లక్షల విరాళాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఐఏఎస్‌కి అందజేశారు. ఈ నిధులను కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని పల్మనరీ మెడిసిన్ విభాగానికి బ్రాంకో స్కోప్ వంటి ఆధునిక పరికరాల కొనుగోలుకు వినియోగించాలని డాక్టర్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు.

సుబ్బారెడ్డికి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర - అనపర్తి : శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న నల్లమిల్లి సుబ్బారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రకటించింది. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి గత 23 ఏళ్లుగా వివేకానంద భావజాలాన్ని యువత, విద్యార్థులకు అందిస్తూ వారిలో చైతన్యాన్ని జాగృత పరుస్తుందని చెప్పారు. వ్యక్తిత్వ వికాస సదస్సులు, టాలెంటు టెస్టులు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వివిధ రంగాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్న స్ఫూర్తి ప్రదాతలను వివేకానంద పురస్కారాలతో సత్కరిస్తూ సమాజ అవసరాలకు తగినట్లుగా వివిధ సందర్భాల్లో సమితి తన పరిధిలో ఆర్థిక చేయూత అంది స్తుందని దుర్గాప్రసాద్ చెప్పారు. ఏపీ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయ వాడలో నిర్వహించే శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ఆంధ్రరాష్ట్ర ఉగాది పురస్కారాన్ని సుబ్బారెడ్డి స్వీకరిస్తారని దురా ప్రసాద్ తెలిపారు.

ప్రకటన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, డోర్ నెంబర్ 3-1-16, నారాయణపేట నివాసులైన **అహమద్ ఉన్నిష బేగం భర్త అలీ హుస్సేన్** వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా కుమారుడైన **రూమి కాశిం బేగ్** తండ్రి అలీ హుస్సేన్ డోర్ నెంబర్ 9-139, జి సావరం, అయినాపురం, ముమ్మిడివరం మండలంలో మా ఇంటి వద్ద ది 04-0-2013న మరణించాడు. వీరి మరణం ప్రభుత్వ రికార్డులలో నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

అహమద్ ఉన్నిష బేగం
డోర్ నెంబర్ 3-1-167, నారాయణపేట
అమలాపురం. సెల్:9989572976

బాలికా చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - కడియం : మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, ఆకర్షణల వైపు అడుగు వేయక చదువుపై దృష్టి సారించాలని, చుట్టుపక్కల వారిని గుడ్డిగా నమ్మవద్దని, తూర్పుగోదావరి జిల్లా ఏడవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పి బాబు అన్నారు. ఏవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి సత్యనారాయణ అధ్యక్షతన బాలికా చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్సై దుర్గాప్రసాద్ బాలికా రక్షణ చట్టాలు గురించి వివరించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన మెజిస్ట్రేట్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న దారుణాల గురించి, అనేక కేసులు గురించి చిన్నారులకు విపులంగా వివరించారు. ఆడపిల్లలు ప్రలోభాలకు లోను కాకుండా, చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన ఉండాలని, ఇంట్లో వారిని కూడా పూర్తిగా నమ్మవద్దని అనేక ఉదాహరణలు తెలియజేశారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని వంగా హారిక ఉపన్యాసం మరియు స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ రచించి, ఆలపించిన కవిత అందరినీ ఆకట్టుకున్నాయి. హారికకు, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు మెజిస్ట్రేట్ బాబు, ఎస్సై దుర్గాప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, పద్మశ్రీ, నాగమణి, సువర్ణవేణి, హనుమంతరావు, కె రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినియోగ సర్వీసులపై అవగాహన ఉండాలి : గంధం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రజా వినియోగ సేవలను అందించే సంస్థలు (పబ్లిక్ యుటిలిటీ కంపెనీలు) మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ ప్రభుత్వ పరంగా అందుతున్న సేవలు విషయమై అవగాహన కల్పించే విధంగా చైతన్యం తీసుకుని రావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. స్థానిక జిల్లా కోర్టు కార్యాలయ ఆవరణలోని డిఎల్ఎస్ఎ శనివారం పి ఎల్ వి లకు, శాశ్వత లోక్ అదాలత్ బృందాల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గంధం సునీత , పర్మనెంట్ లోక్ అదాలత చైర్మన్ ఏ. గాయత్రీ దేవి , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీ లక్ష్మీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, ప్రజా వినియోగ సేవలుపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో అమలు చేస్తున్న పథకాలను, కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ఆయా వర్గాలకు చేరవేయడంలో పారా లీగల్ వాలంటీర్ల కు ప్రతినెలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకులు, పోస్టల్, బీఎస్ఎన్ఎల్, అధికారులు పాల్గొనడం జరుగుతున్నా ప్రజలు పాల్గొనడం జరగటం లేదన్నారు. ఈ విషయంలో పారా లీగల్ వాలంటీర్లు ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ముఖ్యం గా మారుమూల ప్రాంతాల్లో వారికి ప్రభుత్వ రంగాల్లో అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని కోరారు. ఏ ఒక్కరికైనా న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నమైతే వారు పబ్లిక్ యుటిలిటీ సర్వీసు నందు నమోదు చేసుకుని వారి సమస్యను న్యాయ పరంగా పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందని ఆ విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పారా లీగల్ వాలంటీర్లు, పర్మినెంట్ లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఖ్యాతి నలుదిశలా చాటి మహనీడు ఎన్టీఆర్

విశాలాంధ్ర - రాజానగరం : పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే ముఖ్యమంత్రి పదవిని కైవసం చేసుకొని, తన పాలనతో తెలుగు వారి ఖ్యాతినీ నలుదిశలా చాటి చెప్పిన మహనీయులు ఎన్టీఆర్ అని టీడీపీ నాయకులు సోడశాని త్రిమూర్తులు అన్నారు. తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామంలో టీడీపీ నేతలు శనివారం సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాలు ఆవిష్కరించారు. రుడా చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొడ్డు వెంకట రమణ చౌదరి ఆదేశాలు మేరకు వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడశాని రామారావు, సోడశాని పెద్ద త్రిమూర్తులు,నార్గని బంగారయ్య, మదాబోయిన శ్రీను, కోట గోవింద్, పితాని రమణ, గుబ్బల లోవరాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు టిడిపి పార్టీ కార్యాలయం వద్ద కాకినాడ పార్లమెంటరీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు, సిబిఎన్ ఆర్మీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ యళ్ళ జగదీష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. ముందుగా టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్మరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గజ్జనపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి పల్లా గోపి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేకు కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాకపల్లిలో గ్రామ సర్పంచ్ రొంగల నాగేశ్వరరావు, కురందాసు అప్పలరాజు, గోగాద చినబాబు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థులకు ఫోటో నిక్ సెన్సార్‌పై గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఫోటోనిక్ సెన్సార్స్‌పై గెస్ట్ లెక్చర్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు అందరికీ నూతన ఆవిష్కరణలు, టెక్నాలజీ మీద అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. సెన్సార్ విభాగంలో నిపుణులు అయినటువంటి డా పి కిషోర్ విద్యార్థులకు, అధ్యాపకులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో వైస్ చాన్సలర్ అకాడమిక్స్ డా ఎస్ రమాశ్రీ, అసోసియేట్ డీన్ డా ఏ వాసతి, ఫిజిక్స్ విభాగ అధిపతి డా జి చిన్నారావ్, ఇతర విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - కడియం : స్వయం సహాయక సంఘాలలో మహిళలు తమ జీవనోపాధి మెరుగుపర్చుకొని, ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కమ్యూనిటీ కోఆర్డినేటర్‌లు మూర నాగభూషణం, యుబిజి తిలక్, ఎస్ పద్మారావు లు పేర్కొన్నారు. కడియం మండల మహిళా సమాఖ్య (స్త్రీ శక్తి) భవనంలో 2025-26 సంవత్సరానికి స్వయం సహాయక సంఘాలకు రుణ సౌకర్యం, జీవనోపాధి, వార్షిక ప్రణాళికలపై శనివారం మొదటి విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులలో కడియం మదర్ థెరిసా క్లస్టర్లు, దుళ్ల ప్రియదర్శిని క్లస్టర్లు, దామిరెడ్డిపల్లి గ్రామ సంఘాలు, విఓఎ లు శిరోమణి, సునీత, సుహాసిని, జయలక్ష్మి, మైథిలి మరియు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

కృష్ణ కుమారి సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - కడియం : కడియం పి.హెచ్.సి లో మహిళా హెల్త్ సూపర్వైజర్ గా జి వి కృష్ణకుమారి అందించిన సేవలు నేటితరాలకు ఆదర్శమని వైద్యాధికారి డాక్టర్ ఎం మణి జ్యోత్స్న పేర్కొన్నారు. ఇటీవల పి.హెచ్.ఎన్‌గా శంఖవరం పి హెచ్ సి కి పదోన్నతి పై వెళ్లిన జివి కృష్ణ కుమారి ని, కడియం పంచాయతీ కార్యాలయ ఆవరణలో గల ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వీడ్కోల సభలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిజ్యోత్స్న మాట్లాడుతూ పని ఒత్తిడి ఎంతో అధికమైన ఈరోజులలో క్షేత్రస్థాయి సిబ్బందిని, ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఎప్పటి పని అప్పుడు నిర్వర్తిస్తూ, పైనుండి ఎటువంటి రిమార్కు లేకుండా విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ నాగసాయి మౌర్య, ఆరోగ్య విస్తరణాధికారి ఎం రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి సి హెచ్ ఎస్ విల్సన్ పాల్, మురళి, మూర్తి, రాము, రాజేష్, శాంతిప్రియ, సునీత, ఉమ తదితరులు ఎం.ఎల్.హెచ్.పి లు, ఎ.ఎన్.ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. దీనిలో అనేక శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దీనిలో భాగంగా వ్యవసాయ శాఖ ఏఓ కె సూర్య రమేష్ మాట్లాడుతూ పంట భూమి ఉన్న ప్రతి రైతు ఖచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఇకపై ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తోనే ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ ఏ ఈ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీ ద్వారా మీ మీటర్ల అప్ గ్రేడ్ సదుపాయం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చలమల వెంకటలక్ష్మి, తహసీల్దార్ ఏ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సత్యం మదన్ బాబు, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, ఈ ఓ పి ఆర్డీ మూర్తి, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులే : మన్నవ

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం: సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అసమాన త్యాగాలు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భం పురస్కరించుకొని నిర్వహించే శతవార్షికోత్సవాల్లో కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈనెల 23 స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ వర్ధంతి రోజు నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు రాజ్యాంగ పరిరక్షణ రాజకీయ ప్రచార జాతా శని వారం జంగారెడ్డిగూడెంనకు చేరుకుంది. జంగారెడ్డిగూడెం పట్టణంలో జేపీ సెంటర్ బస్టాండ్ సెంటర్ విస్తృత ప్రచారం నిర్వహించి సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని రాజకీయ ఆర్థిక సామాజిక రంగంలో సీపీఐ తమ పాత్ర పోషించిందన్నారు. దున్నేవానికి భూమి గీసే వాడికే చెట్టు అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ ఆక్రమ ఉద్యమాలకు సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. పాలకులు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఎర్రజెండాతో ప్రజలను చైతన్యం చేసి సిపిఐ నిరంతరం ప్రజా పోరాటం నిర్వహిస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి నిజంగా పోరాటం చేసేది కమ్యూనిస్టు లేనని గుర్తు చేశారు. ఇంతటి సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకునే సందర్భంగా సిపిఐ బలోపేతానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రూపుమాపేందుకు శర వేగంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. దేశంలోనే ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ ప్రధాని మోదీ కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్గా పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులు పట్ల శాపాలుగా మారారని నోటిఫికేషన్లు రాక, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ప్రాణాలు తీసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఉపాధి చూపించకుండా దేశంలో అధిక శాతం ఉన్న నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో అధికారులకు వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వంద ప్రమాణాలు పాటిస్తుందని ఆయన విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు ఎత్తు తగ్గించిందని , 41.15 ఎత్తు తో నిర్మాణం చేపడితే రిజర్వాయర్గా మారే ప్రమాదం ఉందని గగ్గోలు పెట్టిన కూటమి నాయకులు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత 41.15 మీ మీటర్లతో నిర్మాణం చేపట్టడానికి ముందుకు వస్తుందని ఆయన అన్నారు. 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. లేకుంటే ప్రాజెక్ట్ రిజర్వాయర్ గా మారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. పోలవరం నిర్వాసితులకు మండలం యూనిట్ గా పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్ బాబు,గొలిమే బాలయేసు, సుంకర రాధాకృష్ణ , చందా త్రిమూర్తులు, చిలంత రాజుల శ్రీను, తాళ్లూరి నాగరాజు, హనుమంతు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ,క్రాంతి పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర -రాజమండ్రి సిటీ : రాజమహేంద్రవరం కిమ్స్ హాస్పటల్లో చావుబతుకుల మధ్య కొట్టిమిట్టి ఆడుతున్న విద్యార్థినీ అంజలి తండ్రి తీవ్ర ఆవేదనకు చెందుతున్నారు. తన కూతురు చదువుకుంటానంటే కిమ్స్లో జాయింగ్ చేసానని, అయితే డాక్టర్ చేతిలో మోసమపోయిన అంజలి పరిస్థితిని చూసి తండ్రి కుమిలిపోతున్నాడు. తమ దంపతులకు పెళ్ళి అయి 13 సంవత్సరాల తరువాత ఒకగాని ఒక కూతురు జన్మించిందని, ఆమెను అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నట్లు బోరున విలపిస్తున్నాడు. తమ ఆశలు నిరాశగా మిగిలిపోయాయని ఆవేదన చెందుతున్నాడు. శనివారం అంజలి తండ్రిని విశాలాంధ్ర ప్రతినిధి కలవగా తమకు ఇక జీవితంపై ఆశలు పోయాయన్నారు. తమ కూతురే తమకు ప్రాణం అని ఆమె పరిస్థితిని చూస్తే ఏమి చెయ్యాలో అర్థం కావడంలేదన్నారు. అసలు కిమ్స్ హాస్పటల్లో ఏమి జరుగుతుందో తనకు అర్థం కావడంలేదన్నారు.పేదల పిల్లలు చదువుకో కూడదా అంటూ ఆవేదన చెందుతున్నాడు.పేదలకు న్యాయం జరగదా, ఎవరూ పట్టించుకోరా అంటూ భోరున విలపిస్తున్నాడు. కిమ్స్లో అంతా డ్రామా జరుగుతుందని, ఎవర్ని నమ్మాలో అర్థం కావడంలేదని అంటున్నాడు.న్యాయం కోసం ఎవర్ని ఆశ్రయించాలో తెలియడంలేదంటున్నాడు.తన కూతురిని చదువు మానిపించి, పెళ్ళి చేసి ఉంటే కనీసం అత్తవారి ఇంటి వద్దనైనా ప్రాణాలతో ఉండేదని విలపిస్తున్నాడు.

నేరాల నిరోధానికి డ్రోన్లు, కెమెరాలు దోహదం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : జిల్లాలో నేరాలు నిరోధానికి డ్రోన్లు వ్యవస్థతో పాటు నేరాల దర్యాప్తునకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ఎస్పి ఎన్. సూర్యచంద్రరావు చెప్పారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తే మరిన్ని సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రజల సంక్షేమానికి పోలీసు శాఖ అధిక ప్రాధాన్యతను ఇస్తున్న క్రమంలో సమాధి సేవలో భాగంగా ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామంలో ఉన్న గ్రోవెల్ ప్రాసెసర్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చింతపల్లి సుధీర్ సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన రూ.16,04,800 విలువ కడిగిన రెండు డ్రోన్లు, రూ.8,85,000 లక్షల రూపాయిలు విలువ కలిగిన 100 సీసీ కెమెరాలను శనివారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో సమావేశ మందిరంలో అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావుకు అందజేశారు. ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న క్రమంలో పోలీస్ విభాగాన్ని సాంకేతికంగా మరింత సమర్ధవంతంగా మార్చేందుకు గ్రోవెల్ ప్రాసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తమ సహకారాన్ని అందించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రోవెల్ ప్రాసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు హెచ్ఆర్ ప్రతిమ, జనరల్ మేనేజర్ సిద్ధి లింగేశ్వర్, ఫైనాన్స్ మేనేజర్ పి.శ్రీనివాస్, ఎస్సై ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఐటి కోర్ ఆర్ఎస్ఐ నరేంద్ర, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి దంపతులు, ఎంపీ అనుచరులు, క్యాంప్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ వేడుకను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ 43 ఏళ్ల ఘన ప్రస్థానాన్ని చూపించే ప్రత్యేక వీడియోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ), TDP కోర్డినేటర్ ఇజ్రా నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఇజ్రా సీనియర్ నేతలు నులుకుర్తి వెంకటేశ్వరరావు, గంధం పల్లంరాజు (అమలాపురం), తోట నవీన్(మాజీగ్రా ప్రతిపక్షనేత), అరిగెల శ్రీనివాస్ (బుల్లి)మాజీ ఇంచ మేయర్, సుంకర తిరుమల కుమార్ (మాజీ టీడీపీ నగర అధ్యక్షులు), ఇజ్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, చింతపల్లి అర్జున్ దీప్తి నాయకులు కొక్కిలిగడ్డ గంగరాజు, కర్రి సత్యన్నారాయణ రాజు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ తలాటం హరీష్, వెదురులంక సుబ్బరాజు, న్యూటన్ ఆనంద్, మీసాల రాజు మాజీ కార్పొరేటర్లు గుత్తుల రమణ, పలివెల త్రిమూర్తులు, దశరథ్, పేరాబత్తుల లోవబాబు, పసుపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్, చలపతి, రాయుడు అనిల్, దేవు వెంకన్న, బోళ్ల కృష్ణ మోహన్ టీడీపీ సినియర్ నాయకులు, దయన రాంప్రసాద్ టీడీపీ జిల్లా కార్యదర్శి, మండల కార్యదర్శి కాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా పరిషత్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తదుపరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తదుపరి పార్టీ ఆఫీసులో ఉచిత మధుమేహ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేయడం జరిగింది. అలాగే పార్టీ ఆఫీసులో సేవలందిస్తున్న వీరభద్రరావు మరియు అఖిల్ వీరికి చిరు సత్కారం చేయడం జరిగింది. డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. సతీష్, కిరణ్ కుమార్, డాక్టర్ బాబు, సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, నాగమణి శ్యామల చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాంస్య విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,మంత్రి పార్థసారథి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. స్థానిక ఎంప్లాయిస్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని, జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి వెళ్లే జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ. 113.14 కోట్లు

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ఏప్రిల్ 2025 నెల చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 1 ఉదయం గం.7లకు ప్రారంభం అవుతుందని కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏప్రిల్ 1 ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి 2న పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో ఏప్రిల్ నెలలో 2,60,195 మంది ఫించన్ దారులకు రూ. 113.14కోట్లు పంపిణీ చేయవలసి ఉండగా ఏప్రిల్ 1న 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, అందుకు అనుగుణంగా అధికారులు అందరూ పనిచేయాలని తెలియచేసారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి అన్నారు. మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభరాజా ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జి మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 1982 నుండి ఇప్పటివరకు అనగా 43 సంవత్సరాలుగా కార్యకర్తల అకుంఠిత దీక్షతో ఎదిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ను కట్ చేసి నాయకుల మరియు కార్యకర్తల నోర్లు తీపి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర-నూజివీడు: తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సా హాలతో, సుఖ సంతో షాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం అంతా శోభయమానంగ వెరిజిల్లాలని ఆకాంక్షిం చారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని తెలిపారు. రైతులు ఆనందంతో పాడిపంటలతో వర్ధిల్లా ల న్నారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-దేవరపల్లి: డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై దేవర పల్లి మండల పాస్టర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక సంత మార్కెట్ నుండి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది క్రైస్తవులపై దాడులు అరికట్టాలని పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని పాస్టర్ల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ దేవరపల్లి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు అసోసియేషన్ అధ్యక్షుడు ఇర్లపాటి దేవేంద్రరాజు మాట్లాడుతూ డాక్టర్ పగడాల ప్రవీణ్ మృతిని చింతిస్తూ అసోసియేషన్ సభ్యులందరము శాంతి ర్యాలీ నిర్వహించమన్నారు. ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. క్రైస్తవులపై దాడులను అరికట్టాలని భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగ కుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు మండల పాస్టర్ అసోసియేషన్ సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించి దేవరపల్లి పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. దేవరపల్లి మండల పాస్టర్ అసోసి యేషన్ సభ్యులు జి యోహాను, జేసురత్నం, సకినాల బాబు, దుగ్గిన రోషన్ కుమార్, ఈదురి విక్టర్పాల్ జాన్, పాస్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అంచనాలకు మించి పనులు

వైసిపి కౌన్సిలర్లు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపాలిటీలో జరుగు అభివృద్ధి పనులలో అంచ నాలకు మించి ఖర్చులు చూపిస్తున్నారని ఒకే ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తూ కౌన్సిలర్లను అవమానపరిచే విధంగా చూస్తు న్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్ పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం మోజెస్ మీడియాతో మాట్లాడుతూ పట్టణం లో అనేక స్లం ఏరియాలలో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉండగా వాటిని పక్కన పెట్టి ఒకే ప్రాంతంలో అభివృద్ధి చేయడాన్ని తాము ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కౌన్సిలర్లతో సంప్రదించకుండా అజెండాలో అంశాలను చేరుస్తు న్నారని ఇది మంచి పద్ధతి కాదని మోజెస్ పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డు కోవడం లేదని ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూస్తున్నామన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - కరప : కరప గ్రామానికి చెందిన రెడ్డి లీలా కృష్ణ వయసు 33 అనే వ్యక్తి రెడ్డి అనుష భార్యతో వివాహం కావడం జరిగిందని, తరచూ వేరే ఆమెతో ఫోన్లో మాట్లాడు తున్నాడని భార్య అనూష గొడవ పెట్టడంతో బయటికి వెళ్లి వస్తానని చెప్పి గత రెండు రోజులుగా తిరుగు రాలేదని రెడ్డి అనుష కరప పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ టి సునీత పేర్కొన్నారు. దీనిపై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆమె తెలిపారు.

ఆదిత్య యూనివర్సిటీలో విజయవంతంగా ఎచీవర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరంలో ఫైనల్ ఇయర్ చదువుతూ వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బి టెక్ పట్టాతో పాటు మంచి కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం అనేది ఆదిత్య ఆశయం ఆ విధంగా విజయం పొందిన విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులకు ఆదిత్య యాజమాన్యం వినూత్న రీతిలో అభినందన పూర్వక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థలు నాలుగు దశాబ్దాలుగా కెజి నుండి పిజి వరకు నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల, తల్లిదండ్రుల మన్ననలను, విశ్వాసాన్ని పొందుతూ రాష్ట్రంలోని విద్యార్థుల కాకుండా దేశ, విదేశాలలో గల ఎందరో విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ఇవ్వడమే కాకుండా మంచి కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు కూడా పొందేలా చేసి వారి జీవితాలకు బంగారు బాటలు వేస్తూ ముందుకు సాగుతుంది. కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్. డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్. డా ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్, ప్రిన్సిపాల్ డా ఏ రమేష్, ఆదిత్య టెక్నికల్ హబ్ సిఈఓ బాబ్జి నీలం వివిధ విభాగాల డీన్లు వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది ప్లేస్ మెంట్ విభాగం సిబ్బంది. విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సభ

విశాలాంధ్ర - గణపవరం: 38 సంవత్స రాలు అధ్యాపక జీవితంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసి రిటైర్డ్ అవుతున్న వైస్ ప్రిన్సిపాల్ పిన్నమరాజు మధురాజు విద్యా ర్థులకు నాణ్యమైన బోధన అందించ డంలో కీలక పాత్ర పోషించారని కళాశాల అభివృద్ధికి చేసిన అమూల్యమైన సేవలను వెలకట్టలేమని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో గత 15 సంవత్సరాలుగా కళాశాలకు విశిష్ట సేవలు అంది చి ఈ నెల మార్చి 31 న ఉద్యోగ విరమణ చేయబోతున్న వైస్ ప్రిన్సిపాల్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు పిన్నమరాజు మధురాజు ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. హిందీ మాస్టర్ కె సూర్యనారా యణ మూర్తి, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నడిపల్లి శ్రీరామ్, డా॥ సి హెచ్ చైతన్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్ర మైన శెట్టిబలిజపేట అంగన్వాడీ కేంద్రం వద్ద శనివారం ఐసీడీ ఎస్ అధ్వర్యంలో తెలుగు సంవత్సరాది వేడుకలను నిర్వహించారు. జగ్గంపేట ప్రాజెక్ట్ అధికారిని ఎం పూర్ణిమ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది తొలి చైత్ర మాసంలో తొలి తిధి పాడ్యమి రోజు ఉగాది పండుగ ప్రారంభమవుతుందన్నారు. తెలుగు ప్రజలందరూ కొత్త సంవత్సరంలో వచ్చే కొత్త పంటను తీపి, చేదు, కారం, పులుపు, వగరు అన్ని రకాలు కలిపి ఉగాది పచ్చడి తయారు చేసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఉగాది పచ్చడిని తయారు చేసి అంగన్వాడీ స్కూల్లోని పిల్లలకు, తల్లులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజరు జి సునీత, అంగన్వాడీ కార్యకర్త సీతా మహాలక్ష్మి, సహాయకులు, తల్లులు పాల్గొన్నారు.

నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై వినతిపత్రం

విశాలాంధ్ర-కాకినాడ : ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసి యేషన్ ఆశా, కాకినాడ జిల్లా శాఖ ప్రతినిధుల బృందం, మార్చి 29, 2025 న, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఐఏఎస్ని, డీఎంహెచ్ఓ డా జె నరసింహ నాయక్ని, మరియు ఎన్టీఆర్ విద్యా సేవ జిల్లా కోఆర్డినేటర్ డా పి రాధాకృష్ణని వారి వారి కార్యాలయాలలో కలిసారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ తరపున ఒక రెండు పేజీల వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ వినతిలో రాష్ట్రవ్యాప్తంగా నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొం టున్న తీవ్ర ఆర్థిక సమస్యలను, ఎన్టీఆర్ విద్యా సేవ పథకం క్రింద పెండింగ్ బిల్లులు రూ.3,000 కోట్లకు పైగా ఉండడాన్ని, నెలవారీ ఖర్చులు కూడా మినహాయించలేని స్థితిని వివరిం చారు. ప్యాకేజీ రేట్లు పునర్విచారణ చేయక పోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రతరమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కనీసం రూ.1,500 కోట్ల నిధులను తక్షణంగా విడుదల చేయాలని, మిగిలిన బిల్లులకు స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకపోతే, ఏప్రిల్ 7వ తేదీ నుండి ఎన్టీఆర్ విద్యా సేవ ద్వారా సేవలందించడం నిలిపివేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ఆశా కాకినాడ తరపున డా ఎస్ రామకృష్ణ, డా వాగ్దేవు రవి, డా ఆనంద్, డా రామ్ మోహన్, డా ఉమా పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మండవల్లి: 43వ ఏళ్ల క్రితం టీడీపీ పార్టీ ఆవిర్భావంతో రాష్ట్రంలో రాజకీయ చైతన్యం కలిగిందని, ఈ ఘనత నందమూరి తారక రామా రావుకు దక్కుతుందని ఎన్డీఏ నాయకులు చాప రాల దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం భైరవ పట్నం గ్రామంలో నాయకులతో కలిసి టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టీడీపీ జెండా వందనం చేసి సంబరాలు నిర్వహించారు. నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : ముస్లిం మైనార్టీ వర్గాల వారికి టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యు రాలు గంగిరెడ్ల మేఘలాదేవి తెలిపారు. 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో మేఘలాదేవి నివాసం వద్ద 25 మంది ముస్లిం మహిళలకు "రంజాన్ కానుకగా" చీరలను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పఠాన్ రియాజ్ ఖాన్,మొహిద్దీన్ , జహంగీర్ బాషా,రంజని,మహిళలు పాల్గొన్నారు.

టి.నరసాపురం: కార్యకర్తలే టిడిపి కి వెన్నెముక అని ఏపి ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ టిడిపి కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన టి నరసాపురం అంబేద్కర్ సెంటర్లో మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో, తిరుమలదేవిపేటలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామమూర్తి, తోట లక్ష్మీనారాయణ, పిన్నమనేని మధు, పాల్గొన్నారు.

చింతలపూడి: పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు అందించారని చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ప్రగడవరం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరిచంద్రశేఖర్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ కనుమత రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చింతలపూడి పట్టణ సీనియర్ నాయకులు చిట్లూరిధర్మరాజు, ప్రగడవరం ఎక్స్ ఎంపీటీసీ కొనకళ్ళ వీర్రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊహించని సంఖ్యలో వాడపల్లి వెంకన్న భక్తులు

- గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం
-వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు
డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తదనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.ఊహించని సంఖ్యలో వాడపల్లి ఏడు వారాల వెంకన్న ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. శ్రీవేంకటే శ్వర స్వామి ఆలయంలో శనివారం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. తెల్లవారి మూడు గంటల నుండి వేకువజామునే గోదావరి జలాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించి తిరుప్పావై పాశురాలు నిర్వహించారు. స్వర్ణశోభితుడైన శ్రీవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారి తిరు వీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని తల నీలాలు, తులాభారాలు, కానుకలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రాకార మండపం నుంచి భారీ క్యూలైన్ల ద్వారా గోవింద నామస్మరణతో స్వామి వారినిదర్శించారు. వేల మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం 35,51,486/-రూపాయలు సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చిన ఆదాయం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధరరావు, తెలిపారు. అలాగే వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవములు ఆఖరి రోజు స్వామివారి వాహనములు గరుడ సింహ హంసవాహనములు మరియు నమ్మాళ్వార్ రామనుజులు వారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరెంట్ పి రాంబాబు వర్మ, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా నూకాలమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర-రాజానగరం: మండలకేంద్రమైన రాజానగరం గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ నుకలమ్మతల్లి తీర్థమహోత్సవ జాతర వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు,భక్తులు,వివిధ రాజకీయ పార్టీల నేతలు అమ్మవారిని ధరించుకొని మొక్కు బడులు చెల్లించుకున్నారు.ప్రతి ఏటా ఉగాది ముందు రోజు రెండు రోజులు పాటు జరిగే తీర్థ మహోత్సవాల్లో భాగంగా తొలిరోజు సాయిత్రం తాడిచెట్టు తీసుకు వచ్చి అమ్మవారి ప్రతిరూపంగ ఉయ్యాల ఏర్పాటు చేశారు. శక్తి వేషధారణలతో రాత్రి అంత జాగారం చేస్తూ గ్రామ విధుల్లో సంచరించారు. రెండో రోజు ఉదయం నుండే భక్తులు, మహిళలు, సమీప గ్రామాల భక్తులు, వివిధ రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించి మొక్కు బడులు చెల్లించుకున్నారు.దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన కోలాటం, గరగనృత్యాలు, బాణాసంచా కాల్పు లుతో నుకలమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరిగాయి.

నర్సింగ్ వృత్తిలో సామాజిక నైపుణ్యాలు ప్రధానం

- ఘనంగా జిఎస్ఎల్, స్వతంత్ర నర్సింగ్ స్నాతకోత్సవ వేడుకలు
- ఏపీ ఎన్ఎంసి రిజిస్ట్రార్ క్రొత్తపల్లి సుశీల

విశాలాంధ్ర - రాజానగరం : నర్సింగ్ వృత్తిలో సామాజిక నైపుణ్యాలు,వ్యక్తిగత లక్షణాలు ఎంతో ప్రధానమని ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ మిడ్వైవ్స్ కౌన్సిల్ (ఏపీ ఎన్ఎంసి)రిజిస్ట్రార్ క్రొత్తపల్లి సుశీల అన్నారు. మండలంలోని జిఎస్ఎల్ కళాశాల ప్రాంగణం నందు శనివారం జరిగిన జిఎస్ఎల్ మరియు స్వతంత్ర నర్సింగ్ కళాశాలల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకులకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎన్ఎంసి రిజిస్ట్రార్ క్రొత్తపల్లి సుశీల మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో చేరుతున్న విద్యార్థులు తమ నైపుణ్యాలు, వైఖరి, భావోద్వేగ మేధస్సు మెండుగా ఉన్న నర్సులు ఇతరులతో చక్కగా సంభాషించడం, రోగులు సమస్యలను పరిష్కరించగ లరని అందుచే నర్సింగ్ విద్యార్థులందరూ వ్యక్తిగత నైపుణ్యాలు వైపు దృష్టి సారించాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు వైద్య సేవలందించేందుకు కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఆయుష్ ఆరోగ్య కేంద్రాలు ద్వారా 1400 మంది ఎఎన్ఎంలు, నర్సులే వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. వృత్తి నైపుణ్యాలు పరంగా ప్రపంచానికి భారతదేశం తలమానికంగా ఉందని చెప్పారు. ఎమ్మెల్సీ నర్సింగ్ లో నూరు శాతం మంది ఉత్తీర్ణత సాధించారని వివరాలు తెలిపారు.తొలుత నర్సింగ్ వృత్తికి వనే తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ స్మారకంగా నర్సింగ్ విద్యార్థు లు కొవ్వొత్తులు తన వెలిగించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.దీనిలో భాగంగా రిజిస్ట్రార్ సుశీల పట్టాలు ప్రధానం చేసి ప్రతిజ్ఞ గావించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ ,స్వతంత్ర కళాశాల వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక సామర్లకోట రోడ్, కాకినాడ ఐడియల్ డిగ్రీ కళాశాల నందు కెమిస్ట్రీ, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో "కన్వర్జెన్స్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ ఫిజిక్స్, ఇన్ అడ్వాన్స్ నానోమెటీరియల్స్ అండ్ నానో టెక్నాలజీ" అనే అంశం పై రెండు రోజుల జాతీయ సదస్సు రెండవ రోజు మార్చి 29న ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, సదస్సు చీఫ్ ప్యాట్రన్ డా పి చిరంజీవిని కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టెక్నికల్ 3 సెషన్ చైర్ పర్సన్గా పెరుమళ్ళపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా యమ్వికె మెహర్ మాట్లాడుతూ నానో మెటీరియల్స్ పర్యావరణ పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. వీటి తయారిలో నాణ్యత గల గ్రీన్ రసాయనాలు, సాంకేతికతను ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తాయి. రీసోర్స్ పర్సన్గా మాజీ శాస్త్రవేత్త డా బి సతీష్ మోహన్ మాట్లాడుతూ గ్రీన్ సింటిసిస్ అనేది విషకరమైన రసాయనాలు, అధిక ఉష్ణోగ్రతలు ఉపయోగించకుండా, పర్యావరణం క్షీణించకుండా నానో మెటీరియల్స్ తయారు చేయడం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెడ్, ప్రోగ్రాం కన్వీనర్ కె రాజేంద్ర కుమార్, కో ఆర్డినేటర్ జి రాజు, వివిధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు.

నల్సా చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఏదైనా తప్పు జరిగినప్పుడు ఆ విషయాన్ని ధైర్యంగా చెప్పినప్పుడే తగిన విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎమ్. మాధురి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్ కే వి టి ఇంగ్లీష్ మీడియం గవర్నమెంట్ హై స్కూల్ నందు పోక్సో , నల్సా చట్టాలపై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా 9వ అదనపు జిల్లా జడ్జి ఎమ్..మాధురి మాట్లాడుతూ బాల బాలికలు, చిన్నారులపై జరిగే అత్యాచారాలు, అసభ్యకర మైన ప్రవర్తన పట్ల చిన్నారులు భయపడకుండా వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఎక్కువగా చిన్నారులపై అఘాయిత్యాలకు తమ చుట్టుపక్కల వారి నుండే ఎక్కువ ప్రమాదం పొంచి ఉందన్నారు. అటువంటి వారి పట్ల చిన్నారులు, తల్లిదండ్రులు అప్రమత్తంతో మెలగాలని పేర్కొన్నారు. ఎక్కువగా చదువుకునే పాఠశాలల్లో ఉపాధ్యాయులు, బస్సులో ప్రయాణించే సమయంలో తోటి ప్రయాణీకులు, డ్రైవర్లు, కండక్టర్లు అనుచిత ప్రవర్తనలపై బాలబాలికలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏమైనా వారు అసభ్యకరమైన పనులు చేస్తే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని అప్పుడే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు.ఎవరైనా అసభ్యకరమైన ఫోటోలు తీసి భయభ్రాంతులకు గురిచేసి బెదిరించినట్లయితే అట్టి విషయాలను కూడా తల్లి దండ్రులకు, పోలీసువారికి ఫిర్యాదు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అప్పుడే అటువంటి ఘటనలకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించడానికి సాధ్యపడుతుందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఎస్కేవిటీ పాఠశాల విద్యార్థి నీలు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యం నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- పోక్సో చట్టంపై బాలికలకు అవగాహన కల్పించిన జడ్జి
- సివిల్ జడ్జి ఎన్.రెడ్డి ప్రసన్న

విశాలాంధ్ర - రాజానగరం : బాల్యం నుండి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రాజమహేంద్రవరం ఆరువ అడిషనల్ సివిల్ జడ్జి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రెడ్డి ప్రసన్న అన్నారు. రాజానగరం పోలీసు స్టేషన్ పరిధిలోని కొంతమూరు లోని ఈఏఆర్ పాఠశాలలను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రెడ్డి ప్రసన్న వివిధ చట్టాల పై బాలికలకు అవగాహన కల్పించారు. కౌమార దశలో ఉన్న బాలికలు పాటించాల్సిన పద్ధతులు, అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించాల్సిన జాగ్రత్తలు వివరించారు. పోక్సో చట్టం యొక్క విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజానగరం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

విద్యార్థులకు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - అనపర్తి : వివిధ కంపెనీలకు సంబంధించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అపాయింట్మెంట్ పత్రాలు అందజేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన 34 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే నల్లమిల్లి అపాయింట్మెంట్ ఆర్డర్స్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్థిక, ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-నిడదవోలు : ఆర్థిక, ఆరోగ్య విషయాలలో ప్రజలను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక మంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి 29, లక్షల 50, వేల 630రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందులు దుర్గేష్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వైద్య ఖర్చులతో ఏ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకూడదని ప్రభుత్వం ఆలోచించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేస్తుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సొమ్ములను సద్వినియం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం మురమండ గ్రామంలో రాజమహేంద్రవరం పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి సీనియర్ నాయకుడు ప్రత్తిపాటి రామారావు చౌదరి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా బస్టాండ్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి మరియు సర్ ఆర్థర్ కాటన్ దొర, సుభాష్ చంద్రబోస్, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవళ్ళ రామ్మోహన్ రావు, నందమూరి సూరిబాబు, జాస్తి సీతారామయ్య, పల్లి వెంకట్రావు, పల్లి సురేష్, తూలూరి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : విషం గక్కే సంస్కృతి మార్చుకో అంటూ టీడీపీ తాళ్లపూడి మండల యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ పార్టీ పదవిలో ఉన్న ఓ వ్యక్తిని తీవ్రంగా హెచ్చరించారు. 43 సంవత్సరాల పార్టీ సుదీర్ఘ చరిత్రలో పార్టీ కోసం త్యాగాలు చేసారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైల్లో పెడితే బయటకు రాని ఎంతో మంది నాయకులు నేడు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. అలాగే ఆశించిన పదవి రాలేదని, దానికి కారణం కొవ్వూరు నియోజక వర్గ నాయకులే అని, వారిపై బురద చల్లే ప్రయత్నం చేయడం తగదని, తీరు మార్చుకోవాలని, మరక పోతే ఆ నాయకులు, కార్యకర్తలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాగా 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ వర్గీయులు పలు గ్రామాల్లో వేడుకలు చేపట్టి సీనియర్లను సత్కరించారు.